# మనకబుర్లు

నాలుగో ఆంధ్రసాంస్కృతికోత్సవం ఆశించిన విధంగానే దిగ్విజయంగా వైభవోపేతంగా రెండువేలమంది తెలుగు వారి సమక్షంలో జరిగింది. ఈ పండుగ విశేషాల్ని, ఇప్పటికే ఈ వెబ్సైట్ లో మీరంతా చదివే వుంటారు.

ప్రతి సంవత్సరం నిర్వహించే వైవిధ్యభరితమైన సాంస్కృతిక కార్యక్రమాలతో బాటుగా ఈ సారి ఆంధ్రసాంస్కృతికోత్సవం కొన్ని అనన్యమైన అంశాల్ని సంతరించుకుంది.

- హైదరాబాదుకి ప్రపంచ కంప్యూటర్ రంగంలో ప్రత్యేక స్థానం కల్పించడంలో విశేషమైన కృషి చేసిన, చేస్తున్న ప్రముఖ పారిశ్రామిక వేత్త శ్రీ రామలింగరాజుగారు ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా విచ్చేసి రెండు గంటలపాటు ఈ ఉత్సవాల్ని తిలకించారు.

- మధ్యాహ్నం 2.00 కి భారతదేశం నుంచీ విమానం దిగి సాయంకాలం 4.00 కి సతీసమేతంగా సిలికానపల్లికి వచ్చిన శ్రీ రామలింగరాజు గారు , సిలికానపల్లి తిరణాలని ఆవిష్కరించారు.తిరణాల ప్రదేశంలోని వింతల్నీ. విశేషాల్నీ వివరంగా అడిగి తెలుసుకున్నారు.

- అదే విధంగా సిలికాన్ వేలీలోని ప్రముఖ తెలుగు పారిశ్రామిక వేత్తలు అనేకమంది ఈ కార్యక్రమకోసం ప్రత్యేకంగా విచ్చేయడం ఒక విశేషం. సిలికానాంధ్ర భావికార్యక్రమాలకు తమ మద్దతు ప్రకటిస్తూ, ఈ సంస్థ పురోభివృద్ధికోసం తమ సూచనల్ని అందించారు.

- ఆంధ్రసాంస్కృతికోత్సవం కన్వీనర్ డాక్టర్ గుండ్లాపల్లి రవిశంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన ఒక ప్రత్యేక సమావేశంలో వారంతా సిలికానాంధ్ర భవిష్యత్ కార్యక్రమాలగురించి చర్చించారు. ఇది సిలికాన్ వేలీలో ఇలాంటి మొట్టమొదటి సమావేశం.

- హైదరాబాదునుంచీ ప్రత్యేకంగా వచ్చిన తెలుగు యూనివర్శిటీ డైరెక్టర్ శ్రీ గౌరీశంకర్ గారు సిలికానాంధ్రకి తెలుగు యూనివర్సిటీ నుంచీ ప్రత్యేక గుర్తింపునిస్తూ, అమెరికాలో తెలుగు యూనివర్సిటీ గుర్తింపు నిచ్చే ప్రత్యేకమైన నృత్యశిక్షణా తరగతులు నిర్వహించడానికి అనుమతినిచ్చారు.

..ప్రపంచవ్యాప్తంగా వున్న అనేకమంది సిలికానాంధ్ర ని కేవలం ఒక సాంస్కృతిక సంస్థగానే గాక, ఒక సాంస్కృతిక ఉద్యమ సారథిగా గుర్తించడం, తెలుగు వారందరూ ఎంతో ఆనందించదగ్గ విషయం.
అతికొద్ది సమయంలోనే ఎన్నో వందలమందినీ, ఎన్నో విభాగాలనీ సమర్థవతంగా సమన్వయించారు , ఈ కార్యక్రమ చైర్మన్ కూచిభొట్ల రవీంద్ర, కన్వీనర్ డాక్టర్ గుండ్లాపల్లి రవిశంకర్.

ఇంక..నాలుగో ఆంధ్రసాంస్కృతికోత్సవం గురించి మరికొన్ని ప్రత్యేకతలు ..

- ఈ సారి సాంస్కృతికకార్యక్రమాల్లో వివిధ అంశాలలో వేదికనెక్కి నటించిన వారిలో ముగ్గురు స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ డాక్టరేట్లు. ఇద్దరు ఐ.ఐ.టి.డాక్టరేట్లు, ఒక ఎం.ఐ.టి డాక్టరేట్, ఇద్దరు కంపెనీ సి.యి.ఒ లు, ఐదుగురు కంపెనీ వైస్ ప్రెసిడెంట్లు ఉన్నారు.

- ఇందులో ప్రదర్శించిన భేతాళకథలు, తెలుగు తేజం కూచిపూడి నృత్యనాటిక,తెలుగు జీవనమాధుర్యంలోని అత్యధిక భాగాలూ సిలికానాంధ్ర సభ్యులు సొంతంగా రాసుకున్నవే..

- సిలికానపల్లి తిరణాలకోసం ప్రత్యేకంగా ఒక పల్లెటూరి రైల్వే స్టేషన్ సెట్టింగు వేశారు. కేవలం ఈ తిరణాల ఏర్పాట్లకోసమే దాదాపు 40 మంది కార్యకర్తలు మూడు వారాలపాటూ రాత్రీ పగలూ శ్రమించారు.

- కార్యక్రమం ముగిశాక ఆంధ్రదేశంలోని ప్రముఖ పత్రికలన్నీ తమ ప్రింట్ ఎడిషన్స్‌లో కూడా ఈ కార్యక్రమ విశేషాల్ని ప్రచురించి, ఆంధ్రదేశంలోని మారుమూలలన్నింటికీ సిలికానాంధ్రకృషిని తెలియచేశాయి. ఆంధ్రజ్యోతి దినపత్రికలో ఈ కార్యక్రమం గురించిన స్లైడ్ షో వారం రోజులపాటు ఇంటర్నెట్ పాఠకులని అలరించింది.

ఈ కార్యక్రమం రూపొందించడం వెనుకనున్న కృషిని ప్రతిబింబించే కొన్ని ఫోటోలనిక్కడ చూడవచ్చు.





సిలికానపల్లి రైల్వే స్టేషన్ తయారౌతోంది

గుజ్జెనగూళ్ళు పిల్లల నాట్యానికి తయారౌతున్న నేపథ్యదృశ్యాలు

భేతాళుడి మర్రిచెట్టుని నిలబెడుతున్నాం





చందమామా..చందమామా..

కృష్ణాతరంగాల అభ్యాసం

రుద్రాక్ష చెట్లలోన..





కోలాటంలో పిల్లలూ పెద్దలూ

మంత్రాల మర్రికి ప్రాణమొస్తోంది..

హైలెస్సా..హైలేస్సా..

ఈ కార్యక్రమం ముగిసిన మరునాడే బంజారా రెస్టారెంట్ లో , కార్యకర్తల అభినందన సభ జరిగింది. ఆంధ్రప్రదేశ్ నుంచీ వచ్చిన శ్రీ శంకరనారాయణ, శ్రీ జి.వి.ప్రభాకర్ గార్లను కూడా ఈ సమావేశంలో సన్మానించారు. అందులోనుంచీ కొన్ని ఫోటోలు ఇవిగో..











# సిలికానాంధ్ర - రచన మాసపత్రికల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన జానపద గీత రచనల పోటీ విజేతలు

**ప్రధమ బహుమతి రూ. 10,000/-**
శ్రీ సుదేరా (విశాఖపట్నం)
**ద్వితీయ బహుమతి రూ. 5,000/-**
గోదా విజయలక్ష్మి (విశాఖపట్నం)
**తృతీయ బహుమతి రూ. 3,000/-**
వి.లలిత(హైదరాబాదు)

ప్రోత్సాహక బహుమతులు (ఒక్కొక్కటి రూ. 1,000)
డా. సురేంద్ర కె. దారా (కాలిఫోర్నియా)
వారణాసి నాగలక్ష్మి (హైదరాబాదు)
స్వర్ణ(పి.స్వర్ణ కుమారి) (రాజమండ్రి)
డా.పి.పోతన్న (కర్నూలు)
పి.బి.కృష్ణ (వనస్థలిపురం)
బోదెం భాస్కర్ (విశాఖపట్నం)
కొండముది సాయి కిరణ్‌కుమార్ (బాదల్‌పూర్, మహారాష్ట్ర)
డి.రూప్‌కుమార్ డబ్బీకార్ (హైదరాబాదు)
యం.స్వరాజ్యలక్ష్మి (హైదరాబాదు)
చిమ్మపూడి శ్రీరామ మూర్తి (హైదరాబాదు)

**న్యాయ నిర్ణేతలు**
శ్రీ సిరివెన్నెల సీతారామ శాస్త్రి, శ్రీమతి డా. అవసరాల(వింజమూరి) అనసూయాదేవి,
శ్రీ కిరణ్‌ప్రభ

**బహుమతి ప్రదాతలు**
శ్రీ గుండావెల్లి శాయి, శ్రీమతి గుండావెల్లి వీణ
(సిలికాన్ వేలీలోని ప్రముఖ యువ పారిశ్రామికవేత్తలు)

బహుమతి పొందిన పాటలు రచన మాసపత్రికలోనూ, సిలికానాంధ్ర సంస్థ నిర్వహించే వెబ్ మాసపత్రిక సుజనరంజని (www.siliconandhra.org) లోనూ ప్రచురించబడతాయి. విజేతలకు బహుమతి మొత్తం త్వరలో అందచేయబడుతుంది. విజేతలందరికీ సిలికానాంధ్ర మరియూ రచన మాసపత్రికలు హృదయపూర్వకంగా అభినందిస్తున్నాయి.